www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
07-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 106
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 6

# వేసవి తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి!




- వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలి
- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పాటుపడాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

4



# అక్రమ షెడ్ల జోరు.. పట్టించుకోని సర్కారు!

## అక్రమాల వెనుక హస్తం ఎవరిది?

- నిబంధనలు కాగితాలకే పరిమితం
- నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్..
- కాసులు కురిపిస్తున్న షెడ్డు రాజకీయం
- అనుమతులు జాంతానై అంటున్న అక్రమార్కులు
- బల్దియాకు భారీ గండి

వావిలాలలో అనుమతి లేని షెడ్ల నిర్మాణం

3



అక్రమ షెడ్ల నిర్మాణం పటాన్‌చెరు నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్నాయి.. నిన్నటి వరకు తెల్లాపూర్ ప్రాంతంలో భారీ షెడ్ల నిర్మాణం చేపడుతుండగా తాజాగా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు బయటపడుతున్నాయి.. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిగా వందల నుంచి వేల గజాల వరకు అక్రమ షెడ్లను నిర్మిస్తున్నారు.. షెడ్ల సామ్రాజ్యం పెరిగిపోతుంటే సంబంధిత అధికారుల జేబులు నిండుతున్నాయి.. సామాన్యులు అనుమతి లేకుండా చిన్నపాటి గోడ నిర్మించినా ఆగమేఘాల మీద అధికారగణం దాడి చేసి కూల్చివేతలు చేపడుతుంటే భారీ స్థాయిలో అక్రమంగా షెడ్లను నిర్మిస్తున్నా ఆవైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.

- జిన్నారం, (సిరిన్యూస్)

# ప్రజా యుద్ధనౌక.. తెలంగాణ జాతిపిత!

- గద్దర్‌ను జాతిపితగా ప్రకటించాలని వక్తల డిమాండ్
- తెలంగాణను దోచుకున్న కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారు ?
- తెల్లాపూర్‌లో గద్దర్ పునర్జీవన సభ

5



# రైతుల కష్టాలపై హెచ్‌ఆర్సీకి వెళ్తాం




- సింగూర్ నుంచి ఘనపూర్‌కు వెంటనే నీరు విడుదల చేయాలి
- రైతుల పంటలు ఎండిపోతున్నాయి 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి
- క్రాప్ హాలిడే వల్ల రైతులకు నష్టం ప్రభుత్వం స్పందించాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి

2

# ప్రజావాణి కుర్చీలు ఖాళీ!

## పటాన్‌చెరు సర్కిల్‌లో అధికారుల తీరు



- ఉదయం 11:30 మాయమైన అధికారులు
- ఒంటిగంట వరకు నిర్వహించాల్సిన కార్యక్రమం మధ్యలోనే ముగింపు
- ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన అధికారులు
- అన్ని శాఖల అధికారులు గైర్హాజరు
- ఒక్క అధికారితోనే ప్రజావాణి నిర్వహణ
- డీసీ లేకపోయినా ఏఎంసీ డుమ్మా

5



రామచంద్రపురం, ఏప్రిల్ 6 (సిరిన్యూస్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పటాన్‌చెరు సర్కిల్-46లో ప్రజావాణి నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఉదయం ప్రారంభమైనప్పటికీ అధికారులు ఒక్కొక్కరుగా వెళ్లిపోవడంతో ఒంటిగంట వరకు కొనసాగాల్సిన ప్రజావాణి కార్యక్రమం ఉదయం 11:30 గంటలకే ఖాళీ అయింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడంతో తమ సమస్యలతో వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని నిరాశతో వెనుదిరిగారు.

# రైతుల కష్టాలపై హెచ్ఆర్సీకి వెళ్తాం

- సింగూర్ నుంచి ఘనపూర్‌కు వెంటనే నీరు విడుదల చేయాలి.
- రైతుల పంటలు ఎండిపోతున్నాయి 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి.
- క్రాప్ హాలిడే వల్ల రైతులకు నష్టం... ప్రభుత్వం స్పందించాలి..
- ఘనపూర్ ఆయకట్ట రైతుల కోసం అత్యవసర నీటి డిమాండ్.
- పంటల రక్షణకు ఒక్క తడి నీరు కావాలి
- నీరు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు..
- మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి
- మెదక్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్06(సిరి న్యూస్)** సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసి బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఘనపూర్ ఆయకట్టు కింద పంటలు ప్రస్తుతం కీలకమైన పొట్ట దశలో ఉండగా నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రాప్ హాలిడే ప్రకటించక ముందే రైతులు పంటలు వేసుకున్నారని, ఆలస్యంగా ప్రకటించడం వల్ల వారు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంట చేతికి వచ్చే ఈ సమయంలో ఒక తడి నీరు అందిస్తే పంటలు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అందువల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆనకట్టకు వెంటనే 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదల విషయంలో ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సునీత లక్ష్మారెడ్డి సింగూర్ నుంచి ఘనపూర్‌కు నీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి సింగూర్ వద్ద పరిశీలన అనంతరం నీటిని విడుదల చేసినప్పటికీ, వెంటనే మంజీరా వద్ద నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం అన్యాయమని విమర్శించారు. మెట్రో వాటర్ వర్క్స్ వద్ద ఫైల్ తిరస్కరణ పేరుతో నీటి విడుదలను ఆపడం సమంజసం కాదని అన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సింగూర్ ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని స్పష్టం చేశారు.రైతుల పంటపొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని, స్థానిక ఎమ్మెల్యేకు ఈ పరిస్థితి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. మంజీరా నది వరకు వచ్చిన నీటిని ఘనపూర్ ఆనకట్టకు తీసుకురావడానికి శక్తి లేదా అని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కష్టాలను గుర్తించాలని, పంట వేసే ముందు క్రాప్ హాలిడే ప్రకటించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. పంటలు వేసిన తర్వాత క్రాప్ హాలిడే ప్రకటించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సింగూర్ నుంచి ఘనపూర్‌కు వెంటనే 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరుతూ, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. లేనిపక్షంలో రైతులతో కలిసి హైదరాబాద్‌లోని హెచ్ఆర్సీని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యకురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిండ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్ లు గడ్డమీద. కృష్ణ గౌడ్,లింగారెడ్డి మెదక్,హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.ఆంజ గౌడ్, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు బట్టి. ఉదయ్,జుబెర్ అహ్మద్,గౌస్,మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం,ఆర్కే. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు, మెదక్, పాపన్నపేట్, హవెళిఘనపూర్ మండల నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**రామాయంపేట, ఏప్రిల్ 6 (సిరి న్యూస్)** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మెదక్ చౌరస్తాలో ఆదివారం పార్టీ శ్రేణులు వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. 1980 ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భవించిన చారిత్రక సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి భారత్ మాతా కీ జై నినాదాల మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిస్వార్థ సేవ కలిగిన లక్షలాది మంది కార్యకర్తల కృషితోనే బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని, 46 ఏళ్ల క్రితం నాటిన చిన్న మొక్క నేడు మహావృక్షమై దేశవ్యాప్తంగా వెలుగులు నింపుతోందని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్‌లు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాయిలాపూర్ గ్రామంలో....

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని రాయలపూర్ గ్రామంలో ఘనంగా జండావిష్కరణ జరిగింది.మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పార్టీ అధ్యక్షులు రొడ్డ సహదేవ్ గ్రామ ఉప సర్పంచ్ గజం ప్రశాంత్ తాడెం నరేష్ సారుగు శ్రీనివాస్ సారుగు లక్ష్మణ్ రొడ్డ శ్రీశైలం సారుగు శ్రీకాంత్ కుమ్మరి రేణుక కుమ్మరి శ్రీజ సారుగు అఖిల జిన్నా అశోక్ జిన్నా బాబు పోచమైన వంశీ జిన్నా శ్రీనివాస్ ఉన్నారు.



# అక్రమ షెడ్ల జోరు.. పట్టించుకోని సర్కారు!

## అక్రమాల వెనుక హస్తం ఎవరిది?



- నిబంధనలు కాగితాలకే పరిమితం
- నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్..
- కాసులు కురిపిస్తున్న షెడ్డు రాజకీయం
- అనుమతులు జాంతానై అంటున్న అక్రమార్కులు
- బల్దియాకు భారీ గండి

వావిలాలలో అనుమతి లేని షెడ్ల నిర్మాణం

**అక్రమ షెడ్ల నిర్మాణం పటాన్‌చెరు నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్నాయి.. నిన్నటి వరకు తెల్లాపూర్ ప్రాంతంలో భారీ షెడ్ల నిర్మాణం చేపడుతుండగా తాజాగా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు బయటపడుతున్నాయి.. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిగా వందల నుంచి వేల గజాల వరకు అక్రమ షెడ్లను నిర్మిస్తున్నారు.. షెడ్ల సామ్రాజ్యం పెరిగిపోతుంటే సంబంధిత అధికారుల జేబులు నిండుతున్నాయి.. సామాన్యులు అనుమతి లేకుండా చిన్నపాటి గోడ నిర్మించినా ఆగమేఘాల మీద అధికారగణం దాడి చేసి కూల్చివేతలు చేపడుతుంటే భారీ స్థాయిలో అక్రమంగా షెడ్లను నిర్మిస్తున్నా ఆవైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.**

### అనుమతులు జాంతానై...

హైదరాబాద్ మెట్రో పొల్యూషన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉంటే హెచ్ఎండిఏ అనుమతి తప్పనిసరి తీసుకోవాల్సి ఉండగా అక్రమార్కులకు అవన్నీ జాంతానై అంటూ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెట్ బ్యాక్ లు, ఖాళీ ప్రదేశం, రోడ్డు దూరం వంటి నియమాలు పాటించాలి. పెద్ద షెడ్లు, గోదాములకు ఫైర్ డిపార్ట్మెంట్ ఎన్వోసీ తప్పనిసరి. పరిశ్రమల షెడ్లకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి అవసరం. 500 గజాల నుండి వెయ్యి గజాల లోపు ఉంటే లోకల్ బాడీ పర్మిషన్, టౌన్ ప్లానింగ్ క్లియరెన్స్ ఉండాలి. విద్యుత్, నీటి కనెక్షన్ల కోసం సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలి. కానీ ఇవన్నీ అక్రమార్కులకు పట్టడం లేదు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**జిన్నారం, ఏప్రిల్ 6(సిరిన్యూస్):** గడ్డపోతారం పురపాలక పరిధిలోని వావిలాల గ్రామ సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు, నియంత్రణ లేకుండా పెరిగిపోతున్నాయి. అక్రమ షెడ్లు అనుమతులు లేకుండా గజాల కొద్ది భూమి అక్రమణకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. సుమారు 500 గజాల నుంచి 2000 వేల గజాల వరకు షెడ్ల సామ్రాజ్యం నియంత్రణ లేకుండా విస్తరిస్తోంది. హెచ్ఎండిఏ పరిమిషన్ లేకుండా నిర్మిస్తున్న షెడ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### వావిలాలలో అక్రమ షెడ్ల దందా...

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామ శివారులో ఎటువంటి పురపాలిక అనుమతులు లేకుండా హెచ్ఎండిఏ, డిటిసిపి ప్లాన్ కాపీలు లేకుండానే భారీ ఎత్తున షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇష్టారీతిగా అక్రమార్కులు షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ షెడ్లపై ఫిర్యాదులు అందుతున్నా విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారే తప్ప అక్రమ షెడ్లను సీజ్ చేయడం గాని, కూల్చివేయడం గాని చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లోని వ్యవసాయ భూములను అక్రమించి కనీసం డ్రైనేజీ వసతి లేకుండా ఈ షెడ్లను నిర్మించడం వల్ల భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు.

### విజిలెన్స్ ఆరా తీయాలి...

అక్రమ షెడ్లకు విద్యుత్ కనెక్షన్లు, నల్లా కనెక్షన్లు ఏ ప్రతిపాదికన ఇచ్చారు? భూమి స్వభావాన్ని మార్చకుండానే కమర్షియల్ షెడ్లు ఎలా నిర్మిస్తున్నారు అనే అంశాలపై విజిలెన్స్ ఆరా తీయాల్సి ఉంది. స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమాలను పట్టించుకోకపోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విజిలెన్స్ దాడులు జరిగితేనే ఈ అక్రమ నిర్మాణాల గుట్టు బయటపడుతుందని స్థానికులు భావిస్తున్నారు.



### అగ్ని ప్రమాదాల భయం

సరైన భద్రత ప్రమాణాలు లేని ఈ షెడ్లలో రసాయనాలు లేదా గోదాములు ఏర్పాటు చేస్తే భారీ అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఫైర్ డిపార్ట్మెంట్ నుండి ఎన్ఓసి తప్పనిసరి తీసుకోవాలని ఫైర్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. అలాగే ఏర్పాటు చేస్తున్న షెడ్లలో రసాయన గోదాములు ఏర్పాటు చేస్తే తప్పనిసరి పిసిబి అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి. ఎలాంటి పర్మిషన్లు లేకుండానే షెడ్లు నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







# తెల్లాపూర్‌లో పిస్తా హౌస్ ప్రారంభం

- -పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ రఘునందన్ రావు

**రామచంద్రపురం, ఏప్రిల్ 6 (సిరి న్యూస్):** తెల్లాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్న శ్రీశైలం యాదవ్, పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధారాణి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. పిస్తా హౌస్ యజమాని మల్లేశం గౌడ్ అతిథులను ఘనంగా ఆహ్వానించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెల్లాపూర్ ప్రాంతంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు భారీగా పాల్గొన్నారు.




# వేసవి తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి!

## వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, ఏప్రిల్ 6(సిరిన్యూస్):** వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ భారిన పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ హీట్ వేవ్ ఉష్ణోగ్రతల నివేదికను జిల్లా అధికారుల గ్రూపులో షేర్ చేయాలని సీపీఓను ఆదేశించారు. కార్మికులు, సాధారణ ప్రజలు ఎండల వల్ల ఇబ్బందులు పడకుండా లేబర్ అడ్డాలు, పని ప్రదేశాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను సమృద్ధిగా నిల్వ ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గురుకులాలు, వసతి గృహాలలో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 100-200 ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చర్యలు చూసుకోవాలని పంచాయతీ సెక్రటరీలకు సూచనలు ఇవ్వాలని డీపీఓకు ఆదేశించారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, పరిశ్రమలలో పని చేసే వారు, భవన నిర్మాణ కార్మికులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పని ప్రదేశాలు, బస్టాండ్లు, పరిశ్రమల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ పరిధిలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా వడదెబ్బ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ప్రావీణ్య కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పాటుపడాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, ఏప్రిల్ 6(సిరిన్యూస్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న “హెల్త్ వీక్” కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేసి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. జిల్లాలో ఆరోగ్య సేవల బలోపేతం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు లక్ష్యంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న “హెల్త్ వీక్” కార్యక్రమాలపై సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, మెడికల్ మరియు నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. హెల్త్ వీక్ సందర్భంగా రోజువారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, జిల్లా స్థాయి కార్యాచరణ, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలపై సమీక్షించి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 11 వరకు జరగనున్న హెల్త్ వీక్ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాలని సూచించారు. హెల్త్ వీక్‌లో భాగంగా ఈనెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, 8న సురక్షిత తల్లి దినం, 9న ఎయిడ్స్ అవగాహన, నివారణ దినం, 10న హోమియోపతి, ఆయుష్ దినం, 11 న ఔషధ నియంత్రణ బలోపేత దినం కార్యక్రమాల సందర్భంగా సంబంధిత అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఎంఅండ్ హెచ్ ఓ వసంత్ రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ నాగనిర్మల, డాక్టర్ శశాంక్ ,డీడబ్ల్యూఓ లలిత కుమారి, డ్రగ్స్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ, జైలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా యుద్ధనౌక..తెలంగాణ జాతిపిత!

- గద్దర్ ను జాతిపితగా ప్రకటించాలని వక్తల డిమాండ్
- తెలంగాణను దోచుకున్న కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారు ?
- తెల్లాపూర్‌లో గద్దర్ పునర్జీవన సభ

**సంగారెడ్డి, ఏప్రిల్ 6(సిరిన్యూస్):** తెలంగాణ కోసం పోరాడిన ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ప్రొఫెసర్ కంచె ఐలయ్య పిలుపునిచ్చారు. బేషరతుగా ప్రభుత్వం గద్దర్‌ను తెలంగాణ జాతిపితగా గుర్తించాలన్నారు. సోమవారం రాత్రి సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ లో మాజీ కౌన్సిలర్ భరత్ ఏర్పాటు చేసిన గద్దర్ పునర్జీవ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అద్దంకి దయాకర్, విమలక్క, పాశం యాదగిరి, సామాజికవేత్త సత్తయ్య, జేబీ రాజ్ పాల్గొన్నారు. అంతకుముందు గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కంచె ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తరుపున గద్దర్ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా యుద్ధనౌకగా గద్దర్ ను ఈరోజు నుండి జాతిపితగా పిలుచుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లు దోపిడీ చేసిన కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని ప్రశ్నించారు. జాతిపిత స్థానం అలానే ఉందని, దానిని ఎవరికి ఇవ్వాలని ఆలోచిస్తే అది ఒక గద్దర్ కే దక్కాలని ఆలోచించినట్లు తెలిపారు. గద్దర్ కి బెల్లెట్లు దిగితే గాంధీలాగా చావలేదని, ఏసులాగా పునర్జన్మ పొంది బయటపడ్డారని చెప్పారు. ఆరు బులెట్లు దిగితే ఐదు బులెట్లు తీసిన డాక్టర్ మిగతా ఒకటి తీస్తే చనిపోతావని చెప్పినా భయపడకుండా మళ్ళి పాటలు పడుతూ




కదనరంగంలోకి దూకాడని గుర్తు చేశారు. లక్షల కోట్లు దోచుకున కేసీఆర్ కుటుంబం జాతిపితను కూడా దోచుకుంటారా అని ప్రశ్నించారు. గద్దర్ చనిపోయిన ఆరు నెలలకే తెల్లాపూర్ లో విగ్రహం పెట్టిన ఘనత కొల్లూరి సత్తయ్యకే దక్కిందన్నారు.

## ప్రజలే జాతిపిత చేశారు... ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

ప్రజలే గద్దర్ ను జాతిపిత చేస్తారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. గద్దర్‌ను జాతిపితగా ప్రకటించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. తాను నటుడిని కావడానికి కారణం గద్దర్ అని, ప్రజా నాయకుడిని అయినప్పటి నుండి నావెంటనే ఉన్నారన్నారు. బీజేపీ పార్టీ ..మోడీ మీటింగ్లో కూడా గద్దర్ పాల్గొన్నారని గుర్తు చేశారు. గదర్ ఎప్పుడు బీజేపీని వ్యతిరేకించలేదని, ఒక దశలో కేసీఆర్ ను పొగిడిన రోజులు కూడా ఉన్నాయన్నారు. గద్దర్‌ను జాతిపితగా వ్యతిరేకించవద్దని, ఒక కార్యకర్తలా పనిచేస్తానని దయాకర్ స్పష్టం చేశారు.






## ఆటలో, పాటలో గద్దర్: విమలక్క

ఉద్యమాలలో, సభలలో ఆట, పాట లేనిది ఏదీ జరగదని గద్దర్ నిరూపించారని విమలక్క కొనియాడారు. గద్దర్ దళం ఏర్పాటు చేసిన కొల్లూరి సత్తయ్యను కొనియాడారు. గద్దర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రతి ఒక్కరు గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## గదర్ పై కాల్పులప్పుడు కేసీఆర్ ఎక్కడున్నడు.. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి

కేసీఆర్ ను జాతిపిత అంటే నల్లమల నక్కలు నవ్వుకుంటాయని, ముమ్మాటికీ గద్దరే తెలంగాణ జాతిపిత అని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తెలిపారు. గద్దర్‌పై కాల్పులు జరిపినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నాడని, బెల్లి లలిత చనిపోతే కేసీఆర్ ఎక్కడున్నాడని ప్రశ్నించారు. ఆ సమయంలో చంద్రబాబు కాళ్ళు నొక్కుతున్నాడని మండిపడ్డారు. గద్దర్‌ను జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో నలమాస కృష్ణ, నలిగంటి శరత్, గుడిపల్లి రవి, పృథ్వీరాజ్, మట్టి మేధావి సతయ్య పాల్గొన్నారు.

# ప్రజావాణి కుర్చీలు ఖాళీ!

## పటాన్‌చెరు సర్కిల్‌లో అధికారుల తీరు

- ఉదయం 11:30 మాయమైన అధికారులు
- ఒంటిగంట వరకు నిర్వహించాల్సిన కార్యక్రమం మధ్యలోనే ముగింపు
- ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన అధికారులు
- అన్ని శాఖల అధికారులు గైర్హాజరు
- ఒక్క అధికారితోనే ప్రజావాణి నిర్వహణ
- డీసీ లేకపోయినా ఏఎంసీ దుమ్మా

**రామచంద్రపురం, ఏప్రిల్ 6 (సిరిన్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పటాన్‌చెరు సర్కిల్-46లో ప్రజావాణి నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఉదయం ప్రారంభమైనప్పటికీ అధికారులు ఒక్కొక్కరుగా వెళ్లిపోవడంతో ఒంటిగంట వరకు కొనసాగాల్సిన ప్రజావాణి కార్యక్రమం ఉదయం 11:30 గంటలకే ఖాళీ అయింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడంతో తమ సమస్యలతో వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని నిరాశతో వెనుదిరిగారు. డిప్యూటీ కమిషనర్ (డీసీ) గైర్హాజరైన సమయంలో అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ (ఏఎంసీ) బాధ్యతలు చేపట్టి ప్రజావాణి నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అది అమలు కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ఒక్క అధికారితోనే ప్రజావాణి నిర్వహించారు. ఒకవైపు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటిస్తుండగా, మరోవైపు పటాన్‌చెరు సర్కిల్‌లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ విధంగా నిర్లక్ష్యానికి గురికావడం పట్ల ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
















## రాజకీయమంటే సంపాదన కాదు

# అధికారమంటే సింహాసనం కాదు!

మహిళా సాధికారతే లక్ష్యంగా స్కిల్ సెంటర్లు

మాతా శిశు సంరక్షణకు 'యెన్నం హెల్త్ కిట్స్'

ఉచిత వైద్య సదుపాయం.. హెల్త్ కార్డ్స్ పంపిణీ

'పయోనీర్' ద్వారా నీట్, ఎంసెట్ ఉచిత శిక్షణ

## సేవకే అంకితమైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతకు వలంటీర్లు

కొత్త తరం నాయకులకు అసలైన మార్గదర్శి

యెన్నం సేవలను కొనియాడిన జేడీ లక్ష్మీనారాయణ

రాజకీయమంటే కేవలం పదవులు, అధికార దాహం కాదని, అది నిరుపేదలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిరూపిస్తున్నారు. తన నియోజకవర్గంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'మహబూబ్‌నగర్ ఫస్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్' ద్వారా గత రెండు సంవత్సరాలుగా వేలాది మందికి టైలరింగ్, బ్యూటిషియన్, మగ్గం వర్క్, ఎమ్మెస్ ఆఫీస్ వంటి విభాగాల్లో ఉచిత శిక్షణ ఇప్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. కేవలం నైపుణ్య శిక్షణే కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి అయిన బాలింతల కోసం తన సొంత నిధులతో బేబీ ఆయిల్, సోప్, నెట్, మ్యాట్రెస్ మరియు డ్రెస్సులతో కూడిన 'యెన్నం హెల్త్ కిట్స్' అందజేస్తూ మాతా శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మాత , శిశువులకోసం యెన్నం హెల్త్ కార్డుల ద్వారా పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు సైతం అందిస్తుండడం గమనార్హం

- మహబూబ్ నగర్, ఏప్రిల్ 06 (సిరి న్యూస్)





విద్య, శిక్షణ, ఉపాధి, వైద్య, మహిళా సాధికారత రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కొత్త తరం రాజకీయ నాయకులకు అసలైన మార్గదర్శిగా నిలుస్తున్నారు. పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా భావించి,

### కొత్త తరం నాయకులకు అసలైన మార్గదర్శి

సొంత నిధులతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు, మహిళలకు ఉపాధి శిక్షణ మరియు బాలింతలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్న ఆయన తీరు అభినందనీయం. ప్రజా సేవలో ఆయన ప్రదర్శిస్తున్న ఈ నిబద్ధత రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా యెన్నం మోడల్ గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.









### విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు..

వైద్య రంగంలోనే కాకుండా విద్యా రంగంలో కూడా యెన్నం శ్రీనివాస్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం తన సొంత ఖర్చులతో 'పయోనీర్' కార్యక్రమం ద్వారా నీట్, ఎంసెట్ కోచింగ్ ఇప్పిస్తున్నారు. తన తండ్రి స్వర్గీయ జానకి రామి రెడ్డి జ్ఞాపకార్థం డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, 30 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో సొంత నిధులతో విద్యా వలంటీర్లను నియమించి 'శత శాతం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేక విద్యా నిధిని ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఉచితంగా డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నారు.

### విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం..

నియోజకవర్గంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు మరియు కళాశాలల్లో విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్పుల కోసం ఉచిత కోచింగ్ క్యాంపులు నిర్వహించడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లక్ష్యంగా చదువుకునేలా వందలాది మందికి ప్రోత్సాహం అందిస్తున్నారు.

### సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అభినందనలు

యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఈ అసాధారణ సేవా కార్యక్రమాలను తెలుసుకున్న సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ స్వయంగా ఆయన్ను కలిసి అభినందించారు. ప్రజా ప్రతినిధులు ఎలా ఉండాలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు బహుశా యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని చూసే రాసి ఉంటారని ఆయన కొనియాడారు. అధికారమంటే సింహాసనం కాదని, ప్రజల కష్టాలను తీర్చే బాధ్యత అని చాటిచెబుతున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

